


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 36 | 15-04-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి



డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం.

వార్త 2లో

## బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

### దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు
### దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
### ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి





దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు.

వార్త 2లో

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

### గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు.

వార్త 2లో



### భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి

జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు

2

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

### చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
### దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు.



## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

2



3



## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

## ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

### దక్షిణాది ప్రభావం తగ్గడం ఖాయం
### సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్

న్యూఢిలీ అక్షరకలం ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్టంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 స్థానాలకు పెంచే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే.

## సమ్మె యోచన విరమించండి

### మా తలుపులు తెరిచే ఉన్నాయి ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

3



## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

### గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బంధీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

### ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి

### జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.



# బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

### తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

### దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

### దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు

### ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**







దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

### రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

### రూ.22,500 కోట్లతో

### రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం

### అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

### విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**







:దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



అక్షరకలం

# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

## గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్

## తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# సమ్మె యోచన విరమించండి

## మా తలుపులు తెరిచే ఉన్నాయి

## ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,˜, అక్షరకలం ప్రతినిధి

ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14:




భారత రాజ్యాంగాన్ని తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణం టిఎన్జీవో భవనంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశించిన విధంగా అందరికీ విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా అందలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత ప్రభు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోసిన్ అహ్మద్, స్పోర్ట్స్ కార్యదర్శి కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.

# టిఎన్జీవో కేంద్ర సంఘం నాయకులకు ఘన సన్మానం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14:

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ లను జిల్లా టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టిఎన్జీవో భవన్ లో జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ హుస్సేనీ ముజీబ్ లు ఎన్నిక కావడం సంతోషకరమని తెలిపారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించగా, స్పందించిన జగదీశ్వర్ తొందరలోనే ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేసి, ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారన్నారు. అనంతరం టీఎన్జీవో జిల్లా మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్ సేవలను గుర్తిస్తూ, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం జిల్లా టిఎన్జీవో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు సంఘం కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కోఆప్షన్ పద్ధతిలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఎన్జీవో జిల్లా కార్యదర్శిగా బొడ్డు శ్రావణ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోసిన అహ్మద్, స్పోర్ట్స్ కార్యదర్శిగా కుమార్ లను ఎన్నుకొని, అనంతరం వారిని కేంద్ర సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల తోపాటు జిల్లా అధ్యక్షుడు, కేంద్ర సంఘం కార్యదర్శి, అసోసియేట్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు, ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు సంద అశోక్, జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, నరేందర్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేష్, లక్షెట్టిపేట్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, చెన్నూరు అధ్యక్షుడు వేణు, కన్నెపల్లి పద్మనాభం లు పాల్గొన్నారు.



# అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

అక్షరకలం నల్లగొండ

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక శాఖ వెంటనే స్పందించి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 14 నుంచి 21 వరకు జరిగే అగ్నిమాపక శాఖ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రమాదాల నివారణకై నిర్వహించే అవగాహన కార్యక్రమాల పోస్టర్ ను మంత్రి మంగళవారం నల్లగొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లవేళలా



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అగ్నిమాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సాయి దీపక్, సిబ్బంది పి.రామకృష్ణ, సిహెచ్. సైదయ్య, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ "పోరాటాలకు" సన్నద్ధం కావాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపు

## మద్దతు ధరల కోసం రాజీలేని పోరాటం

## నల్లగొండలో రైతు సంఘం 24వ మహాసభలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశీల రైతాంగ ఉద్యమాలు చేయాలని, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి నల్లగొండ రైతంగానికి పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలోని ఏచూరి గార్డెన్లో నల్లగొండ జిల్లా రైతు సంఘం 24వ మహాసభలు జరిగాయి. రాష్ట్రంలో పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్లలో, యూరియా అమ్మకం యాప్ లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను లను కలుపుకొని ఉద్యమం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి. సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.






తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు. దేశవ్యాప్త రైతు ఉద్యమ అనుభవాలను, ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిణామాలను వివరించారు. గత మూడేళ్లలో మండలాల వారీగా జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, కార్పొరేట్ శక్తుల చొరబాటుపై మరియు నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించి వెంట వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే మూడేళ్ల కాలానికి చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసేందుకు జిల్లా రైతాంగం సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. మహాసభలో సంఘం నాయకులు వి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , బండా శ్రీశైలం, కందాల ప్రమీల, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చలకని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రేణికుంట గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో మెగా రక్తదానం

యాదాద్రి భువనగిరి అక్షరకలం

భారత రాజ్యాంగ నిర్మాత, పేదల పెన్నిధి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రాజాపేట మండలం రేణికుంట గ్రామ పాలకవర్గం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ




సర్పంచ్ కర్రె వెంకటేష్ మాట్లాడుతూ మీ రక్తాన్ని ఇవ్వండి,మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పన ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకుని నేడు యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని, స్వేచ్ఛ, సమానత్వం, అందరూ అనుభవించేలా కృషి చేస్తామని



గ్రామ పాలకవర్గం, యువకులు, గ్రామ ప్రజలు ప్రమాణం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, భువనగిరి జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమయ, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, భువనగిరి జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ సదానందం, నవీన్, కిరణ్, గ్రామ యువకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

అక్షరకలం, చండూరు

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం, గుండ్రపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది..కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంబేద్కర్



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని భారీ గజమాలతో సత్కరించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలోని పేదలకు, వృద్ధులకు మరియు చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ..దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు.కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని, సమానత్వ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ వేడుకల్లో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎలవర్తి శ్రీను,కురుపాటి పరమేష్,ఎలవర్తి రవి, కురుపాటి రాములు, సత్తయ్య, పలువురు గ్రామ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు మరియు మహిళలు పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.

# నందికొండలో ఘనంగా డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిల్ కాలనీ బస్ స్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హిల్ కాలనీ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మాల మహానాడు టౌన్ సెక్రెటరీ యాళ్ల విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ, మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్(5 వ వార్డ్ కౌన్సిలర్) సాగర్ బాబు, మైనారిటీ అసోసియేషన్ సభ్యులు మహమ్మద్ గని, మహారాజుల సేవా సంఘం సభ్యులు జి బద్రి లు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమని ముఖ్యంగా నిమ్న వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ఆస్పత్రిలోని వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా పేద రోగులకు స్వల్ప సహాయంగా ఇట్టి కార్యక్రమాన్ని చేసిన యాళ్ల విజయ్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంటి సూర్య కోటేశ్వరరావు, మాల మహానాడు నాగార్జునసాగర్ టౌన్ ట్రెజరర్ భూపతి రవీంద్ర, శాంసన్, జోజి, కె శాంసన్, కోరే ప్రేమ్, మహారాజుల సంఘం సభ్యులు నకులరావు, పుల్లారావు, ముస్లిం మైనారిటీ సభ్యులు నజీర్, షరీఫ్, చంటి, సువర్ణ బాబు, జంగా శ్రీను, నవకాంత్, భరత్, వాసు, కోమల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అంబేద్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేల మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహరాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఉాబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. అయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు,



సమీకరించు, పోరాడు అనే సిద్దాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు. తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

# సమానత్వం కొరకు అంబేద్కర్ కృషి

**అక్షర కలం, మందమర్రి ఏప్రిల్ 14:**

సమాజంలో సమానత్వం కొరకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని సింగరేణి గ్రీన్ పార్కులో సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి గ్రీన్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం సీనియర్ హిందీ పండిత్ జామి ప్రసాద్ రావు రచించగా, డీజీఎం ఐఈ కె కిరణ్ కుమార్ సంగీతం అందించిన అంబేద్కర్ థీమ్ సాంగ్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా కమ్యూనికేషన్ సెల్ బృందం ప్రదర్శించే నృత్య



ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొత్త గనుల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. సింగరేణి మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఏరియా జీఎం రాధాకృష్ణ, ఇతర నేతలు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల రక్షణే తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం జివిల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్ , ఏరియా స్టోర్స్ డీజీఎం ఎస్ సురేష్, సివిల్ ఎస్ఈ ఎస్ శ్రీధర్, ఎస్సీ ఎంప్లాయిస్ లైజన్ అధికారి ఏ చంద్రమౌళి, ఎస్టీ ఎంప్లాయిస్ లైజన్ అధికారి జి బాబు, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసరి సుదర్శన్, నాయకులు కే హరికృష్ణ, టీ తారాచంద్, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బానోతు ప్రసాద్, బీసీ ఎంప్లాయిస్ లేజన్ అధికారి మహమ్మద్ ముస్తఫా, బిసి అసోసియేషన్ నాయకులు పి రాజు, డివైపిఎం ఎండి ఆసిఫ్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధూళికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో అంబేద్కర్ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14 (అక్షర కలం)



భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం దూళికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్, వార్డ్ సభ్యులు పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగ సమానత్వం న్యాయం స్వేచ్ఛ వంటి విలువలకు పునాది అయ్యిందన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు అనుసరించి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ ఉప సర్పంచ్ ఆండాలు, వార్డు సభ్యులు కొండ ఓదెలు, ఈద కొమురయ్య ,బత్తిని శీను, మెంద ఐలయ్య,గీస బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, కొల్చారం ఏప్రిల్ 14( అక్షర కలం):-



భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్య,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ, మురళీ, మైసయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్,యాదగిరి ,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరము ఫలితాలలో సత్తా చాటిన మల్చల్మా విద్యార్థినీ...!

సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..

ఇంటర్ మొదటి సంవత్సరము ఫలితాలలో మల్చల్మా గ్రామానికి చెందిన మఠం శ్రీనివాస్ స్వామి (జంగమ సమాజం తాలూకా అధ్యక్షులు )మొదటి కూతురు మఠం శరణ్య రాష్ట్ర స్థాయిలో అత్యదిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించి కాలేజీ లో అత్యధిక మార్కులు సాధించిదని అమ్మిన్ పూర్ శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కొనియాడారు. మా కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు మా తల్లి దండ్రుల ప్రోత్సాహమే నాకు స్ఫూర్తి నింపిందని విద్యార్థిని తెలిపారు. వచ్చే సంవత్సరము జరిగే ఆలిండియా నిట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాక్ సాధించి



డాక్టర్ కావడమే నా లక్ష్యం అని విద్యార్థినీ తెలిపారు. మంచి మార్కులు సాధించిన మఠం శరణ్య ని ,జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు జంగం చంద్రయ్య స్వామి,వీరేశం స్వామి, మల్లేశం స్వామి చంద్ర శేఖర్ స్వామి, నియోజకవర్గ వర్గ జంగమ సమాజం సభ్యులు పట్టణ అధ్యక్షులు శివ కుమార్ స్వామి, నరేష్ స్వామి, మఠం చంద్ర శేఖర్, బస్వరాజ్ స్వామి,మహా రుద్రయ్య స్వామి, శరణయ్య స్వామి, రాజ్ కుమార్ స్వామి, బస్వరాజ్ స్వామి,ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి ఎస్పి, టి. శ్రీనివాసరావు

గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 14):-



భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి ప్రతీక అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం గౌరవభావంతో, ప్రేరణాత్మకంగా సాగింది. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆలోచనలు కేవలం చరిత్రలో నిలిచిపోలేదు, ప్రతి ప్రభుత్వ వ్యవస్థకు, ప్రతి అధికారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. సమాన హక్కులు, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలు పోలీస్ శాఖ పనితీరులో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించడం, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం ద్వారా అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో నిలబెట్టడం నిజమైన నివాళి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేడుక ఒక నివాళి కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలనే సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. అంబేద్కర్ గారి ఆశయాలు స్ఫూర్తిగా, రాజ్యాంగ విలువలు మార్గదర్శకంగా పోలీస్ శాఖ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమం ఘనంగా ంది. ఈ కార్యక్రమంలో గద్వాల డిఎస్పీ వై. మొగిలయ్య , సి.సి.ఎస్. సిఐ రవి, ఎస్ఐలు, ఆర్ఐలు నరేష్, హరీఫ్, వెంకట్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అధికారులు తెలిపారు.

## మనకు జ్ఞానాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్


గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 14);

జోగులాంబ గద్వాల జిల్లా,ధరూర్ మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో మంగల వారం కేవీ. గురుకుల ఇన్స్టిట్యూషన్ విద్యార్థుల ఆధ్వర్యంలో ,గ్రామ సర్పంచ్ ఆనంద్ సహకారంతో గ్రామ పెద్దల ప్రోత్సాహంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ,జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న జనాభా ప్రకారం ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటాలని సంకల్పంతో 2500 మొక్కలను నాటే కార్యక్రమానికి పూనుకున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్గాలకు చేసిన కృషి వర్ణనాతీయమని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరకు జ్ఞానం అందించారని ఆ రోజుల్లో అగ్రకులాల వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అంటరానివాడిగా చూస్తూ.. నాన్న ఇబ్బందులకు గురి చేశారని వాటన్నిటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఆ రోజుల్లో చదువుకుందామన్న వీలు లేదు. ఒకవేళ రహస్యంగా విన్న వారి చెవులలో సీసం కరగబెట్టి పోసే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆయన. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, జ్ఞానాన్ని సంబంధించి ఈరోజు రాజ్యాంగాన్ని మనకు అందించారని అలాంటి గొప్ప వ్యక్తి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అగ్రకులాలు చెందిన వారు ఎన్ని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ ఆయన ఎన్నో కష్టాలను ఎదుర్కొని అవమానాలు ఎదుర్కొని, జ్ఞానం అర్జించారని ఆయన తెలిపారు. ఆయన అడుగుజాడల్లో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



## గ్రౌండ్ సిబ్బందికి రూ.25

# లక్షల నగదు బహుమతి

అసోం క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) గువాహటిలోని తమ గ్రౌండ్ సిబ్బంది అవిశ్రాంత కృషిని సత్కరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పటికీ, వారి కృషి వల్లే ఐపీఎల్ 2026కు సంబంధించిన మూడు షెడ్యూల్డ్ లీగ్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించగలిగారని చెప్పింది. ఈ మేరకు ఆదివారం నాడు ఒక ప్రశంసనీయమైన చర్యగా, బర్సపారా స్టేడియంలోని గ్రౌండ్స్‌మెన్‌లకు క్రికెట్ బోర్డు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. అసోం క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, ఏసీఏ అధ్యక్షుడు తరంగ గొగోయ్ ఏసీఏ సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్?'లో పోస్ట్ చేశారు. "గువాహటిలోని ఏసీఏ స్టేడియంలో మూడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం వెనుక, ప్రచారానికి దూరంగా ఉంటూ, అవిశ్రాంతంగా పనిచేసే ఒక బృందం ఉంది. అదే మా అంకితభావం గల గ్రౌండ్ సిబ్బంది" అని పేర్కొన్నారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య పనిచేస్తూ, క్యూరేటర్లు, గ్రౌండ్స్‌మెన్‌లు పిచ్‌లను అత్యున్నత ప్రమాణాలతో సిద్ధం చేసి, నిర్వహించేలా చూసుకున్నారు" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు. "వారి కృషి మ్యాచ్‌లు సజావుగా జరగడంలో కీలక పాత్ర పోషించింది. అలాగే జాతీయ స్థాయిలో ఈ వేదికకు పెరుగుతున్న ఖ్యాతిని నిలబెట్టడంలో కూడా సహాయపడింది" అని ఆ ప్రకటనలో తెలిపారు. కాగా, వారి అమూల్యమైన సేవలకు గుర్తింపుగా, క్యూరేటర్, గ్రౌండ్స్‌మెన్‌లకు రూ.25 లక్షల రివార్డును ప్రకటించడానికి అసోం క్రికెట్ అసోసియేషన్ గర్విస్తోందని తెలిపింది. అసోసియేషన్ అధ్యక్షుడు తరంగ గొగోయ్, కార్యదర్శి సనాతన్ దాస్, జట్టు వృత్తి నైపుణ్యాన్ని, నిబద్ధతను ప్రశంసించారు. మ్యాచ్‌లు సజావుగా జరగడంలో వారి అంకితభావమే కీలకమని ఎక్స్? పోస్ట్?లో పేర్కొన్నారు. "మ్యాచ్ కార్యకలాపాలకు అసలైన వెన్నెముక మీరు. మీ కృషి వృథాగా పోదు" అని ట్వీట్? చేశారు. ఈ వేదికపై నిర్వహించిన మూడు మ్యాచ్‌లలో, రెండు మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించింది.

# అంపైర్ తీరు పట్ల రోహిత్ శర్మ తీవ్ర అసహనం


ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. ఆదివారంతో ప్రతి జట్టు కూడా నాలుగేసి మ్యాచ్‌లను ఆడేశాయి. ఇక ఆదివారం డబుల్ హెడర్స్ జరిగింది. మధ్యాహ్నం జరిగిన పోరులో లక్నో సూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ నెగ్గగా.. రాత్రి జరిగిన హై స్కోరింగ్ పోరులో ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. ముంబై ఇండియన్స్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి కావడం విశేషం. ఇక మ్యాచ్ సమయంలో రోహిత్ శర్మకు కోపం వచ్చింది. అది కూడా అంపైర్‌పై. తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ ఆడుతూ గాయపడ్డాడు కూడా. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 240 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ ఛేజ్‌కు దిగే సమయంలో అంపైర్లు బ్యాటర్ల బ్యాట్‌లను చెక్ చేశారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం బ్యాట్ మధ్యలో స్టక్ అయ్యింది. ఆ పరికరం.. బ్యాట్ ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు ఆగకుండా వెళ్లాలి. కానీ, రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం ఇరుక్కుపోయింది. పలుమార్లు అంపైర్ బలంగా పరికరాన్ని నెట్టే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ అది వెళ్లలేదు. దాంతో అసహనానికి గురైన రోహిత్ శర్మ.. మీరు తప్పుగా పెడుతున్నారంటూ అంపైర్‌కు సూచించాడు. చివరకు డ్రెస్సింగ్ రూం నుంచి తిలక్ వర్మ వచ్చి చెకింగ్ పరికరంతో బ్యాట్‌ను చెక్ చేయగా.. అప్పుడు పరికరం ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు వెళ్లి వచ్చింది. ఈ క్రమంలో తిలక్ వర్మ కూడా అంపైర్‌కు ఏదో చెబుతాడు. బహుశా ఎందుకు ఆ పరికరం ఇరుక్కుపోయిందనే దానిపై వివరణ ఇచ్చినట్లున్నాడు.అయితే దీనిపై అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. పక్కన ఉన్న రికెల్టన్ బ్యాట్‌ను చెక్ చేసినపుడు చెకింగ్ పరికరం సులభంగా కదిలింది కదా.. రోహిత్ బ్యాట్ విషయంలో ఎందుకు కదల్లేదంటూ కామెంట్స్ పెడుతున్నారు. రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలంటున్నారు. రోహిత్ బ్యాట్ విషయంలో ఏదైతే జరిగిందో అది వేరే ప్లేయర్‌కు జరిగి ఉంటే బ్యాట్ మార్చాలని అంపైర్లు తెగేసి చెప్పేవారని కానీ, అక్కడ రోహిత్ కాబట్టి అతడు ఏమన్నా పడాల్సి వస్తుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. క్రికెట్‌కు ఇది మంచిది కాదని.. రూల్స్ విషయంలో అక్కడ ధోని ఉన్నాడా? లేదంటే కోహ్లీ ఉన్నాడా.. రోహిత్ ఉన్నాడా? అని చూడరాదని.. అందరినీ ఒకేలా ట్రీట్ చేయాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. బ్యాట్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత రోహిత్ శర్మ క్రీజులో మెరుపులు మెరిపించలేకపోయాడు.



# మహిళల టీ20 వరల్డ్ కప్ రికార్డ్ స్థాయిలో ప్రైజ్‌మనీ

మహిళల క్రికెట్ చరిత్రలో మరో అద్భుతమైన ఫైట్ జరగనుంది. కేవలం 60 రోజుల్లో ఇంగ్లాండ్, వేల్స్ వేదికలుగా ప్రారంభం కానున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (×జజ) ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి టోర్నీలో పాల్గొనే జట్ల కోసం రికార్డ్ స్థాయిలో ప్రైజ్ మనీని ప్రకటించింది. మహిళల క్రీడలకు ఆదరణ పెరుగుతున్న తరుణంలో, పురుషుల క్రికెట్‌తో సమానంగా పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఐసీసీ ఈ అడుగు వేసింది. ప్రైజ్ మనీ పెంచడమే కాకుండా, టోర్నీని మరింత విస్తృతం చేస్తూ జట్ల సంఖ్యను కూడా పెంచడం విశేషం. ఈ నిర్ణయం మహిళా క్రికెటర్ల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు కొత్త ఊపునివ్వబోతోంది. ఐసీసీ ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 మహిళల టీ20 ప్రపంచకప్ మొత్తం ప్రైజ్ పూల్ విలువను 8,764,615 డాలర్లకు (సుమారు రూ. 73.4 కోట్లు) పెంచారు. ఇది 2024 ఎడిషన్‌తో పోలిస్తే 10 శాతం ఎక్కువ. గతంలో 10 దేశాలు పాల్గొన్న టోర్నీలో 7,958,077 డాలర్ల ప్రైజ్ మనీ ఉండేది. ఇప్పుడు జట్ల సంఖ్య 12కి పెరగడంతో బహుమతి మొత్తాన్ని కూడా ఐసీసీ భారీగా పెంచింది. క్రికెట్ రంగంలో మహిళా అథ్లెట్ల ప్రభావం పెరుగుతోందని, అందుకే పెట్టుబడులను కూడా అదే స్థాయిలో పెంచుతున్నామని ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ మెగా టోర్నీలో ట్రోఫీని ముద్దాడే జట్టుకు భారీ నగదు బహుమతి దక్కనుంది. విజేతగా నిలిచిన టీమ్ 2,340,000 డాలర్ల (సుమారు రూ. 19.5 కోట్లు) ప్రైజ్ మనీని సొంతం చేసుకుంటుంది. అలాగే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 1,170,000 డాలర్లు (సుమారు రూ. 9.7 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్‌లో ఓడిపోయిన రెండు జట్లకు చెరో 675,000 డాలర్లు (సుమారు రూ. 5.6 కోట్లు) దక్కుతాయి. ప్రతి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ గెలిస్తే అదనంగా 31,154 డాలర్లు (సుమారు రూ. 26 లక్షలు) ఇస్తారు. టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు కనీసం రూ. 2 కోట్ల ప్రైజ్ మనీని ఐసీసీ గ్యారెంటీ ఇచ్చింది. ఐసీసీ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు మహిళా క్రికెట్ ఎదుగుదలకు ఎంతో అవసరం. ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా మరికొంత మంది యువతులకు ఈ క్రీడ వైపు వచ్చేలా ప్రోత్సహించవచ్చు. మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో మొదటిసారిగా 12 జట్లు తలపడబోతున్నాయి. గతంలో కేవలం 10 జట్లు మాత్రమే మెగా టోర్నీలో పోటీ పడేవి. జట్ల సంఖ్య పెరగడం వల్ల టోర్నీ మరింత రసవత్తరంగా మారనుంది. ఆతిథ్య దేశం ఇంగ్లాండ్‌తో పాటు శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా అలాగే వెస్టిండీస్ జట్లు ఈ పోరులో నిలవనున్నాయి. మొత్తం 24 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో 7 వేదికల్లో 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఇది మహిళల క్రికెట్‌ను మరింత గ్లోబల్ స్పోర్ట్‌గా మార్చడానికి దోహదపడుతుందని ఐసీసీ భావిస్తోంది. వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటనతో పాటే ఐసీసీ ట్రోఫీ టూర్ కూడా వైభవంగా మొదలైంది. ల

అక్షరకలం
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA

## మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

పపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని




హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## కండలు పెంచి..కొత్త లుక్‌లో ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

### తిప్పర్తి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

### పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేయాలని ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం రాశులను, రికార్డులను, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రికార్డుల ద్వారా తనిఖీ చేసి తెలుసుకున్నారు. వచ్చిన ధాన్యాన్ని సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు పంపించాలని, ఎక్కడ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఈ రబీలో ధాన్యం కొనుగోలుకుగాను, జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 286 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు ఇబ్బందులు సృష్టించకుండా మిల్లర్లతో సీజన్ కు ముందే మాట్లాడడం జరిగిందని, అలాగే ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని, ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు వెంటనే దించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు మిల్లులలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఒక అధికారిని నియమించడం జరిగిందని, సాంకేతిక సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ధాన్యంలో తూకం, తాలు, తరుగు వంటి సాంకేతిక సమస్యలు వచ్చినట్లయితే ఈ బృందం తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీ చేసిన అనంతరం ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని ధాన్యం ఉన్నట్లయితే వాటిని తూర్పారబట్టించడం, తేమలేకుండా ఎండపెట్టించడం వంటివి జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తి లోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# వేల్పల్లి వెంకటాపురం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పల్లి వెంకటాపురం గ్రామంలో మంగళవారం అంబెద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెరిపోతుల జహంగీర్, గ్రామ సర్పంచ్ గుండా సిద్దులు, సర్పంచ్ దూప్సింగ్ నాయక్, గ్రామ సెక్రటరి, ఆధిజాంబవ సంఘం అధ్యక్షులు నరేందర్, ఉప సర్పంచ్ ఏనుగు సిద్ధులు, వార్డ్ సభ్యులు మమత అమరేందర్ , అచ్చయ్య , యాదాగిరి , రాజాలు, గుండా ఆంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు




అక్షరకలం కోదాడ

స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహానయుడు అంబేద్కర్ అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు, చైర్ పర్సన్,కౌన్సిలర్స్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, సీనియర్ అసిస్టెంట్ చలిగంటి రాజయ్య, హమీద్, బిల్ కలెక్టర్ షరీఫ్, రాము మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

వలిగొండ అక్షర కలం




వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమల యాదగిరి, ముఖ్య అతిథిగా ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి రాములు గంధమల్ల స్వామి రాజు కుసంగి శ్రీనివాస్(పెద్ద) కూసంగి శ్రీనివాస్ బల్లెపూ రాజు బెల్లపు కృష్ణస్వామి కాశమల్ల శేఖర్ భాస్కర్ బిక్షపతి పాల్గొన్నారు. అనంతరం మాల మహానాడు సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడిగా రాపోలు పవన్ కుమార్ కోశాధికారిగా దాసరి లింగస్వామి సంస్కృతి కార్యదర్శిగా కాశీమల్ల కుమాం పాల్గొన్నారు.

# మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టం :మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

అక్షరకలం,చండూరు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని రచించాడని, బిఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ల బిక్ష వల్ల ఈరోజు ఎంతోమందికి సర్పంచులు గాని ఇతర ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. ఆయన స్ఫూర్తితో చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని, అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కెసిఆర్ సారధ్యంలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. కుల వివక్ష లేకుండా అందరూ సమానమే అని తెలిపి అందరినీ ఒకటి చేసిన అంబేద్కర్ మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. స్వతంత్ర భారతదేశనికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించడానికి కొనియాడారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావాలని కొట్లాడి సాధించినాడని తెలిపారు.ఆయన ఏ ఒక్కరికి,ఏ కులానికి సొంతం కాదని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఆయన చేసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ తెచ్చుకుని ఈరోజు ఇంత అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడు ఆయన అందరికీ మహానుభావుడు మాత్రమే కానీ రానున్న బావితరాలకు శ్రీరాముడు, వెంకటేశ్వర స్వామి లాగా ఆయన ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుని దేవుడులా పూజిస్తారని అన్నారు.

# యాదగిరిగుట్ట లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఘనంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట అక్షర కలం



యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారని కొనియాడారు.

# గూడూరు పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అక్షర కలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, భాష బోయిన బాల ప్రసాద్, తొరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నజీర్, గ్రామ మహిళా సంఘం ప్రతినిధులు, నాయకులు దొనకొండ శ్రీనివాస్, బింగి నరసింహ గ్రామ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిరస్మరణీయుడు

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి







యాదాద్రి భువనగిరి అక్షర కలం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ, ప్రజా ప్రతినిధులు, యస్. సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమౌతుందని స్పష్టం చేశారు. డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘ అధికారులు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న డెల్టా హై స్కూల్

వలిగొండ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డెల్టా హైస్కూల్ అన్ని హంగులతో ప్రారంభోత్సవం కానుంది డిజిటల్ క్లాసులతో ఏసి గదులు సిసి కెమెరాల పర్యవేక్షణలో అత్యంత ఆధునికమైన పద్ధతులతో విద్యను అందించేందుకు డెల్టా హైస్కూల్ సమాయత్తం అవుతుంది వలిగొండ భువనగిరి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన సబ్ స్టేషన్ సమీపంలో డెల్టా హైస్కూల్ అత్యంత ఆధునికతతో మెరుగులు దిద్దుకుంటుంది గత 15 సంవత్సరాల కు పైగా వలిగొండ మండల కేంద్రంలో డెల్టా హైస్కూల్ ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులుడాక్టర్లు ఇంజనీర్లుగా కూడా పాఠశాల నుండి నియామకం అయ్యారుఅదే క్రమంలో సొంత పాఠశాల నూతన భవనాన్ని అత్యాధునికంగా తుది మెరుగులు దిద్దుకుంటుంది పాఠశాల గదులలో ఏసి డిజిటల్ సీసీ కెమెరాల పర్యవేక్షణతో డెల్టా హై స్కూల్ ప్రారంభం కానుంది విశాలమైన గదులు విద్యార్థుల ఆటల కోసం ప్రశాంత వాతావరణంలో మైదానం వలిగొండ సమీపంలో మెయిన్ రోడ్డు పక్కన ఈ పాఠశాల భవనం రూపు దిద్దుకుంది ఉన్నత విద్యను అందించేందుకు అన్ని హంగులతో నూతన భవనాన్ని నిర్మించి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ పబ్బు శ్రీధర్ ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు జూన్ 5న నూతన పాఠశాల భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అంబేద్కర్ ఆశయమే "చిన్న రాష్ట్రాల" ఆవిర్భావం

## నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి ఘన నివాళి

రాజ్యాంగ స్ఫూర్తితోనే అభివృద్ధి బాట

విద్యారంగంలో నల్గొండకు కొత్త వెలుగులు

బొట్టుగూడ పాఠశాలకు 13 కోట్లు

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లతో విద్యా విప్లవం

అంబేద్కర్ సర్కిల్‌గా డీఈఓ చౌరస్తా

నల్గొండ నడిబొడ్డున బాబాసాహెబ్ విగ్రహం వద్ద ఘనంగా 135వ జయంతి వేడుకలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం










డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా, ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## నల్లచెరువు వద్ద ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య



యాదగిరిగుట్ట అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై, స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి



అక్షర కలం,చౌటుప్పల్:

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ముందుగుల బాలకృష్ణ,పందుల యాదగిరి గౌడ్,పట్నం బాలకృష్ణ గౌడ్,సభావాత్ రఘునాయక్,పంచాయతీ కార్యదర్శి నవీన్,నాయకులు గణం నరసింహ,బల్లెం రామస్వామి,ఈసం యాదగిరి,చిలువేరు మల్లయ్య,పల్లె ప్రశాంతి,కారాబార్ పున్నం యాదగిరి,గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల చంద్రకాంత్,సైదులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని గ్రామపంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ చిన్నం బీరప్ప మాట్లాడుతూ అంబేద్కరు దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిన్నం శ్రీనివాస్,గంగాపురం పరమేష్, తీగల స్వప్న, సునీత, రాంపాక నరసయ్య తాజా మాజీ ఎంపిటిసి మరియాల వెంకటేశ్వర్లు గుప్తా, గ్రామ నాయకులు తీగల అశోక్, గుమ్మడవెల్లి సోమల్లయ్య, గుమ్మడిల్లి చందు, కొడిమాల సురేష్ ,కొడిమాల మల్లేష్, కడకంచి మల్లయ్య ,కడకంచి ఆంజనేయులు, వివో ఏ మరియాల నాగభూషణం,పంజాల సత్తయ్య, మహిళా నాయకులు చిన్నం ఆలివేల, గంగాపురం సరిత, ,లోడే రామ సత్తమ్మ ,వరకంతం ప్రమీల, పిల్లలమర్రి భాగ్యమ్మ, గంగాపురం మనమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిలిగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆత్మకూర్(ఎం) అక్షర కలం

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పల్లెర్ల సెంటర్ లో బీజేపీ బూత్ అధ్యక్షులు లోడి బద్రి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అంబేద్కర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర అపారమని సమానత్వం న్యాయం



స్వేచ్ఛలకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ లోడి మణికాంత్ బీజేపీ నాయకులు గోరిపెల్లి మల్లారెడ్డి గుర్రం బిక్షపతి లోడి స్వామి నోముల స్వామి కారోబార్ సుదర్శన్ మంగ జానయ్య మేడి జెల్లందర్ గుర్రం మల్లేష్ ఘర్షకోట శ్రీనివాస్ బోలుగుల్ల నరేష్ అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ము రాజు వస్తుపుల పాపయ్య వంగపల్లి స్వామి అర్జున్ ఎల్లేష్ కనుకుంట్ల మచ్చగిరి వస్తుపుల జంగులు మేడి మహేష్ జన్నపాల శేఖర్ మోత్కూర్ కృష్ణ లవకుమార్ మేడి నరేష్ వస్తుపుల శ్రవణ్ మేడి స్వామి మౌర్య ఎస్కె జానీ సంఘపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అంతుచిక్కని వ్యాధితో "జీవాల" మరణ మృదంగం

## వీధిన పడ్డ గొర్రెల కాపరి కుటుంబం

అక్షరకలం దేవరకొండ

అతనో సామాన్య గొర్రెల కాపరి.. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. అప్పులు చేసి, ప్రాణం కన్నా మిన్నగా పెంచుకుంటున్న






ఆ జీవాలే ఆ కుటుంబానికి సర్వస్వం. కానీ, విధి ఆడిన వింత నాటకంలో అంతుచిక్కని వ్యాధి రూపంలో మృత్యువు కబళించింది. మూడు రోజులుగా ఆ దొడ్డిలో మరణ మృదంగం వినిపిస్తోంది. కళ్ల ముందే ఒక్కొక్కటిగా 50 గొర్రెలు ప్రాణాలు వదులుతుంటే, ఆ రైతు ఆవేదన వర్ణనాతీతంగా మారింది.

### కన్నీరు మున్నీరవుతున్న రైతు హనుమా...

నల్గొండ జిల్లా చందంపేట మండలం కాసరాజుపల్లి పంచాయతీ పరిధిలోని ఊరబాయి తండాలో ఈ విషాదం చోటుచేసుకుంది. తండాకు చెందిన రామావత్ హనుమా అనే రైతుకు చెందిన గొర్రెల దొడ్డిలో గత మూడు రోజులుగా గొర్రెలు వరుసగా మృతి చెందుతున్నాయి. మంగళవారం నాటికి చనిపోయిన గొర్రెల సంఖ్య 50కి చేరింది. సుమారు 10 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లడంతో, ఆ రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నా జీవనాధారం కొట్టుకుపోయింది, ఇప్పుడు అప్పులు ఎలా తీర్చాలి?" అంటూ హనుమా కన్నీరుమున్నీరవుతున్న తీరు స్థానికులను కలచివేస్తోంది.

### -క్షేత్రస్థాయిలో పరామర్శించిన సర్పంచ్...

విషయం తెలుసుకున్న కాసరాజుపల్లి సర్పంచ్ రామావత్ బాబు రామ్ నాయక్ తక్షణమే తండాను సందర్శించారు. మృతి చెందిన జీవాలను పరిశీలించి, రైతు హనుమాకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల తండాలో ఇంతటి భారీ నష్టం జరగడం అత్యంత బాధాకరమన్నారు. పశువైద్య అధికారులు వెంటనే స్పందించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని, మిగిలిన గొర్రెలకైనా ప్రాణాపాయం తప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు...

పది లక్షల రూపాయల ఆస్తి నష్టంతో కుదేలైన ఈ పేద రైతును ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వీడి, తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

### పురుగుల మందుల వలనే.!

### డాక్టర్ నాగయ్య (పశువైద్య అధికారి దేవరకొండ)

కుంబాలపల్లి గ్రామంలో పత్తి చేలల్లో మేత మేసిన సుమారు 50 గొర్రెలు మృతి చెందాయి. పత్తి పంటకు కొట్టిన పురుగుల మందుల ప్రభావం వల్ల గొర్రెలు విషప్రయోగానికి (పోయిసోనింగ్ ) గురై మరణించినట్లు పశువైద్యాధికారి నాగయ్య ప్రాథమికంగా నిర్ధారించారు. మరణించిన గొర్రెల్లో కేవలం నోటి నుండి నురగ రావడం వంటి లక్షణాలు తప్ప ఇతర అనారోగ్య సంకేతాలు ఏవీ కనిపించలేదని ఆయన వెల్లడించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా పోరాటాలు కావాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కేంద్రం మనువాద విధానాలు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన సిపిఎం

దేశ సార్వభౌమత్వాన్ని కేంద్రం తాకట్టు పెడుతోందని వీరారెడ్డి విమర్శ



ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డిఇఓ కార్యాలయం దగ్గర గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అసమానతలు లేని లౌకిక రాజ్యాంగ అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతం తీసుకువచ్చి కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పుతో దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు బ్రిటిష్ వారితో పోరాడి కార్మికుల కోసం అనేక చట్టాలు సాధించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, గుండాల నరేష్, జంజరాల శ్రీనివాస్ గంజి రాజేష్, సిహెచ్. అనురాధ కే సైదులు,మన్నె శంకరయ్య,పెరిక కృష్ణ, పాల్గొన్నారు.

## భువనగిరి సబ్ జైలులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






అక్షరకలం యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు భువనగిరి సబ్ జైలులో డా. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నెహ్రూ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి. వెంకటేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను, అంబేద్కర్ జీవిత చరిత్ర నుండి నేర్చుకోవాల్సిన పాఠాలను , భారత రాజ్యాంగ రచన, ప్రాథమిక విధులు, బాధ్యతలు, న్యాయ సహాయం మొదలగు అంశాలపై ఖైదీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు, డి ఎల్ ఎస్ ఎ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్టీసీ డిపోలో**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట డిపోలో ఆర్టీసీ కార్మికుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులు డిపో మేనేజర్ మురళీకృష్ణ, సీనియర్ న్యాయవాది గుడ్ల స్వామి పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం యాదగిరిగుట్ట డిపోలో ఉద్యోగులు, కార్మికులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ప్రవీణ్ , అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుఎల్, నారాయణ, వై.స్వామి, నర్సింగ్ రావు, లింగ స్వామి మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించండి --ఏసిపి మధుసూదన్ రెడ్డి




అక్షరకలం, చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్, 2026 ప్రోగ్రాం లో భాగంగా చౌటుప్పల్ టౌన్ లోని బంగారిగడ్డ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రమాణం చేయించారు. చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు,విద్యార్థులకు,డ్రైవర్ యూనియన్ సంఘాలకు,ఎన్జీవోలకు,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, చౌటుప్పల్ ఎస్ ఐలు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు,పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో జార్జి రెడ్డి వర్ధంతి

ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

సమాజ మార్పు కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు జార్జి రెడ్డి ఆశయాలు అమరమైనవని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. మంగళవారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన జార్జి రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఎమ్మెల్యే వీరేశం జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అన్యాయంపై ఎదిరించి, సమానత్వం కోసం పోరాడిన జార్జి రెడ్డి చరిత్ర నేటి యువతకు ఒక దిక్సూచి వంటిదని అన్నారు. నాటి ఉస్మానియా విద్యార్థి ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని గుర్తు చేశారు. జార్జి రెడ్డి కేవలం ఒక వ్యక్తి కాదు అణచివేతపై తిరుగుబాటు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఒక గొప్ప ఆలోచన. ఆయన ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.



# రాజ్యాంగమే "పేదవాడి" బ్రహ్మాస్త్రం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తిప్పర్తిలో ఘనంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

10.75 కోట్లతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ప్రారంభం

డిసెంబర్ నాటికి 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' ప్రారంభోత్సవం

నెలలో 235 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ

విద్య, సంక్షేమానికే మా ప్రాధాన్యత

దక్షిణ భారత దేశానికి అన్యాయం జరగనివ్వం

మహిళా బిల్లుపై మంత్రి కీలక వ్యాఖ్యలు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం







డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అంతేకాక 10 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల ఓటు హక్కు , అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభివృద్ధి చెందేందుకు చదువే ముఖ్యమని అన్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అందరూ చదువుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీలో నిర్మిస్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ డిసెంబర్ చివరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒకటి చొప్పున పబ్లిక్ స్కూల్ కూడా ఏర్పాటు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకువెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ముందుగా నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని, లబ్ధిదారులకు 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 100 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వనున్నామని తెలిపారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో తిప్పర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని, ఇటీవలే 5 మహిళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలతో పాటు, ప్రత్యేకించి పిల్లల చదువు కోసం తన వంతు సహకరిస్తానని, అభివృద్ధితోపాటు ,విద్య అత్యంత అవసరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే తిప్పర్తి మండల కేంద్రానికి మరో 100 ఇండ్లు మంజూరు చేస్తానని, తిప్పర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ కోసం 10 కోట్ల రూపాయల విడతలవారీగా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఏఎమ్మార్పీ కాలువలకు 450 కోట్ల రూపాయలతో లైనింగ్ చేపట్టడం జరుగుతుందని, అది పూర్తయితే మండలంలోని చివరి భూములకు కూడా సాగునీరు అందుతుందని అన్నారు.

### –ఓటు హక్కు కోసం కృషి...


అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఓటు హక్కు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో మహిళ బిల్లు కోసం ప్రయత్నం చేయడం జరిగిందని, యూపీఏ ప్రభుత్వ హయాం లోనే మహిళ బిల్లు కావాలని కోరడం జరిగిందని, మహిళా బిల్లు కు తమ ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, అయితే దీని ద్వారా 50శాతం సీట్లు పెరుగుతాయని, ఈ విషయంలో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరిగిందని, మహిళా బిల్లు విషయమై రాష్ట్ర క్యాబినెట్లో ఇదివరకే చర్చించడం జరిగిందని, అవసరమైతే మరోసారి చర్చిస్తామని, దక్షిణ భారతదేశం ద్వారానే సగం జిడిపి దేశానికి అందుతున్నదని అలాంటిది దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదని అన్నారు.

### సామాజిక న్యాయానికి ప్రతీక...

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయానికి ప్రతీక అని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, విద్య ,స్త్రీ పురుష సమానత్వానికి కృషి చేశారని అన్నారు.

### సమానత్వం వైపు అడుగులు...

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుకు తీసుకు వెళుతున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద విద్యార్థులకు చదువు, రిజర్వేషన్లు వచ్చాయని, సమానత్వం వైపు అందరు అడుగు వేయాలని కోరారు. తిప్పర్తి జంక్షన్ సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఇదివరకు తిప్పర్తిలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, అలాగే మండల కేంద్రానికి 5 మహిళా సంఘాలకు ఐకెపి కేంద్రాలను కేటాయించామని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకిరి రమేష్, సర్పంచు రజిత ,వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు.
రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డిఈ గణేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎంజేఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు, మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు



**మిర్యాలగూడ అక్షర కలం**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన బాటలో నడవాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం (వీజీఫీ) మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు, మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో దర్శనం రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ మెచ్చే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ దేనని అన్నారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన వ్యక్తి ఆయనని, నేటి యువత ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడి అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయని, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులు అందేలా చూడాలన్నారు. సమాజంలో వివక్ష లేని నవ సమాజాన్ని అంబేద్కర్ కోరుకున్నారని, నేటికీ అక్కడక్కడ జరుగుతున్న వివక్షను రూపమాపాలంటే ఆయన భావజాలాన్ని గ్రామ గ్రామాన విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వయోజన ఓటు హక్కు ద్వారా సామాన్యుడికి కూడా అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనుడు అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ మండల సలహాదారు చిట్యాల సురేందర్, దర్శనం శ్రీను, అమరారాపు తిరుమలేష్, బొల్లికొండ సైదులు, భరత్, శ్రీను,జానయ్య, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వీధి వ్యాపారులతో కలసి రహదారి భద్రత ప్రతిజ్ఞ : కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్




**అక్షర కలం/ కల్లూరు:**

రోడ్డు ఆక్రమణల నేపథ్యంలో ఫుట్‌పాత్‌లు, రహదారులపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో కల్లూరు ఏసీపీ వసుంధర ఆధ్వర్యంలో యాదవ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు సత్తుపల్లి లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14:**

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూరం మండల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూరు కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక



సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం.. ఎమ్మెల్యే బాలు నాయక్

## దేవరకొండ నియోజకవర్గం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అక్షరకలం దేవరకొండ**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



135వ జయంతి వేడుకలను దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలు నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు.







సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వం, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.నియోజకవర్గ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

**గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో**

స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబాసాహెబ్ ఆశయాలను ప్రతిబింబించేలా అద్భుతమైన గీతాలాపన, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్యామల, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. మీనేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**బస్టాండ్ ఆవరణలో....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు చందు నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో శివ అంకురి, శివరాజ్, హరీష్, వెంకట్, శంకర్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల అధ్యక్షులు టి.వి.ఎన్. రెడ్డి, సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతపల్లి మండలంలో...**

భారతదేశాన్ని అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కొనియాడారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమం

## టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో నేతల పిలుపు

## నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు

## సీనియర్ నాయకులకు సన్మానం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన 'చదువు, సమీకరించు, పోరాటం' అనే నినాదానికి అనుగుణంగా, అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ లక్ష్యాలుగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని సంఘం నేతలు స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ ఉపాధ్యాయ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితంగానే సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు. 2014 ఏప్రిల్ 13న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఆవిర్భవించిందని గుర్తు చేశారు. పాత తరం నాయకుల






త్యాగాల ఫలితాలను నేటి ఉపాధ్యాయులు అనుభవిస్తున్నారని, ఆ అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.

**శాసించే స్థాయికి టీఎస్ యుటిఎఫ్...**

రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ, 20 వేల సభ్యత్వంతో ప్రారంభమైన టీఎస్ యుటిఎఫ్, నేడు 40 వేలకు పైగా సభ్యత్వంతో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. రాజ్యాంగ విలువలపై దాడి



జరుగుతున్న ప్రస్తుత తరుణంలో, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా పీడిత వర్గాల అభ్యున్నతికి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై చావ రవి రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా చెల్లించాలి, పీఆర్సీ అమలు చేయాలి. ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న నల్ల రిబ్బన్లతో నిరసన, మే 5న జిల్లా స్థాయి నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. మే 14న తదుపరి నిర్ణయాన్ని ప్రకటిస్తామని, అవసరమైతే 'పెన్ డౌన్' సమ్మెకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సోంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వి. బంగారయ్య, పి. నాగరాజు, కుకడాల గోవర్ధన్, శాంతి కుమార్, నర్రా సరళ, సుభాషిణి, పద్మ, అరుణ, వేదశ్రీ, జిల్లా కార్యదర్శిలు, మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14:**

రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా



వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమే అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు.

# నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ.. హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం

**అక్షర కలం/ ఖమ్మం/ కల్లూరు :**





కల్లూరు : భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.

**కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన...**

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

**శుభం భూయాత్ – రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..**

కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఏప్రిల్,14)**


మరికల్ మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మరికల్ సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రమాదాలను ముందుగానే అంచనా వేసి నివారించేందుకు డిఫెన్స్ డ్రైవింగ్ ప్రతి వాహనదారు అలవాటు చేసుకోవాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి అని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం ప్రధాన రహదారిపై ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాలను హైవే అథారిటీ మరియు రోడ్ సేఫ్టీ అధికారులతో కలిసి పరిశీలించి, రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే సురక్షిత సమాజం సాధ్యమవుతుందని సీఐ భగవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా సమాజం నడవాలి.. ఎర్ర శేఖర్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఏప్రిల్,14)**

పెద్దచింతకుంటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.. గ్రామవాస్తుల సంతోషం

మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ స్థాయిలో అణగారిన వర్గాల ఉద్ధరణకు ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ యువ నాయకుడు చిట్టెం అభిజిత్ రెడ్డి సహా అనేక మంది రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలు సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా వ్యాప్తిని కేంద్రీకరిస్తాయని ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. "అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుంది. ఈ ఆశయాలను అమలు చేసుకుని ప్రతి ఒక్కరూ నడవాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెంచడానికి కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత అంబేద్కర్ పటకం, శాలిని ప్రదానం చేశారు. గ్రామ సర్పంచ్ పొర్ల తిరుపతమ్మ మాట్లాడుతూ, "ఈ విగ్రహం గ్రామంలో అంబేద్కర్ ఆదర్శాలను ప్రచారం చేస్తుంది. భవిష్యత్తులో గ్రామంలో అంబేద్కర్ భవనం నిర్మించి, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంచేందుకు ప్రణాళిక రచిస్తాం" అని తెలిపారు. ఉపసర్పంచ్ దండు రాజు కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, గ్రామవాసుల సమస్యల పరిష్కారానికి అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకాలుగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. సూర్యమోహన్ రెడ్డి, అంజి రెడ్డి, కృష్ణ, వార్డు సభ్యులు మహేంద్రమ్మ, అనిత, తిరుపతమ్మ, బైండ్ల మాధవి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామవాసులు భారీ సంఖ్యలో హాజరై, కార్యక్రమానికి దివ్య స్వరూపం కలిగించారు. విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.





# ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి..

## మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన ఉప ముఖ్యమంత్రి మల్లుభ ట్టివిక్రమార్క

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**






ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డియఫ్ వో సిర్ధార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.

# మరికల్ యువకమండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం ;

**–యువకమండలి అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,14)**



మరికల్, : తీవ్రమైన వేసవి తణత్మకాలంలో స్థానికులకు సహాయం చేసేందుకు మరికల్ మండల కేంద్రంలోని తెలంగాణ కూడలిలో గల గ్రంథాలయం ముందు మంగళవారం యువకమండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. ఈ సౌకర్యం రోజుకు వందలాది మంది బాటసారులకు, గ్రామస్థులకు ఉచితంగా చల్లటి నీరు అందించనుంది. హీట్ వేవ్ ప్రభావం తగ్గే వరకు, అంటే వేసవి పూర్తి కావరకు ఇది నిరంతరం అందుబాటులో ఉంటుందని యువకమండలి నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటుకు రాందేవ్ ఫ్యాషన్స్, మరికల్, స్వయంగా దాన్దారాలు చేశారు. స్వచ్ఛమైన డ్రింకింగ్ వాటర్ వ్యవస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. "వేసవిలో రోడ్డు ప్రయాణికులు, కార్మికులు ఎదుర్కొనే కష్టాలను తగ్గించాలనే ఉద్దేశ్యం" అని యువకమండలి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మరికల్ ఎస్ఐ మహేశ్వరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, యువకమండలి పాలకవర్గం సభ్యులు, అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల నాయకులు, అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ఔపచారికంగా ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమం మరికల్ ప్రాంతంలో సామాజిక బాధ్యత అవగాహనను పెంచుతోందని స్థానికులు స్వాగతించారు.

# పసుపుల గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా:

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,14)**



భారత రాజ్యాంగ నిర్మాత, మహాపురుషుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని గ్రామవాసులు విస్తృత ఉత్సవాలతో జరుపుకున్నారు. నారాయణపేట జిల్లా, మరికల్ మండలం పసుపుల గ్రామంలో భారత రాజ్యాంగ సృష్టికర్త, సామాజిక న్యాయ పోరాట సమరథుడు, దళిత ఉద్ధరణకు జీవనాదార్ధం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భారీ రంగంతో ఘనంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్మద రవి కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ అమర ఆదర్శాలు, సమానత్వ–స్వేచ్ఛ–సౌభ్రాతృత్వ భావనలు గ్రామంలోని ప్రతి ఇంటి, ప్రతి హృదయంలో వ్యాపించాలని, ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టుకోవాలని గ్రామవాసులకు సందేశం ఇచ్చారు.ఉప సర్పంచ్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ చేసిన రాజ్యాంగ రచనలో దాగి ఉన్న సామాజిక న్యాయ స్ఫూర్తి యువతకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సెక్రెటరీ శేఖర్ , స్థానిక యువకులు, గ్రామ ప్రజలు, పెద్దలు, చిన్నారులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై, ఈ ఉత్సవానికి అద్దం పట్టారు. గ్రామంలోని వివిధ సంఘాల నాయకులు కూడా పాల్గొని, సామాజిక సామరస్యం, ఐక్యత పెంపొందించేలా చర్చలు జరిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవిష్యత్తుగా పేరుపొందిన చిత్రపటానికి పూలమాలలు, పుష్పాంజలి సమర్పించి, నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్ర, బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన పోరాటం, రాజ్యాంగ సభలో చేసిన అమితమైన కృషి, మహాదేవరాళ్ళ పోరాటాలు గురించి గ్రామవాసులు వివరంగా చర్చించుకున్నారు. దళితులు, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం అంబేద్కర్ చేసిన అసాధారణ పోరాటాన్ని స్మరించుకుని, ఆ ఆదర్శాలను రోజువారీ జీవితంలో అమలు చేయాలని అందరూ పిలుపునిచ్చారు. ఈ ఉత్సవం గ్రామంలో సామాజిక సమానత్వ భావాన్ని మరింత బలోపేతం చేసి, ఐక్యతా శిబిరంగా మారింది.

# చదువు సమీకరించి పోరాడాలి: తీలేరు సర్పంచ్ మురారి ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,14)**



మరికల్ మండలం తీలేరు గ్రామంలో మంగళవారం 135వ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ మురారి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ వ్యక్తిత్వం, ఆలోచనా విధానం ఒక కాలం లేదా వర్గానికి పరిమితమైనవి కావని, అవి సార్వత్రికమని తెలిపారు. నిజమైన స్వేచ్ఛ అంటే రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాదు, సామాజిక, ఆర్థిక స్వేచ్ఛలు కూడా అని అంబేద్కర్ దృష్టిలో ఉందని మురారి పేర్కొన్నారు. మనిషిని మనిషిగా గౌరవించని ఏ వ్యవస్థ అయినా, అది ఎంత గొప్పదైనా కూకటివేళ్ళతో సహా పెకిలించాలని అంబేద్కర్ నమ్మారని గుర్తు చేశారు. పుస్తక ప్రేమికుడైన అంబేద్కర్ "పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది వంటిది" అని చెప్పారని, ఆయన వ్యక్తిగత గ్రంథాలయంలో 50 వేలకు పైగా పుస్తకాలు ఉండేవని సర్పంచ్ తెలిపారు. "చదువు సమీకరించు... పోరాడు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు అందరూ పాల్గొని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవం గ్రామంలో అంబేద్కర్ స్ఫూర్తిని మరింత బలపరిచింది.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేద్దాం : సీఐ భగవంతు రెడ్డి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఏప్రిల్,14)



మరికల్,: మరికల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా , సీఐ భగవంతు రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు, అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని సీఐ భగవంతు రెడ్డి పిలుపునిచ్చారు. "రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సమాజ సమతుల్యత, ఆర్థిక న్యాయం, లౌకికవాదం ఆశయాలను మనం కొనసాగించాలి. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు, అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి" అని ఆయన ప్రసంగించారు. యువతను రాజకీయ, సామాజిక ఉద్యమాల్లో పాల్గొని సమాజ సేవలో ముందుండమని సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, స్థానికులు విరివిగా పాల్గొన్నారు. నారాయణపేట జిల్లాలో, మరికల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సాహంగా మంగళవారం పలు మండలాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14:**



రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూరం మండల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూరు కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

# మనకు అనేక రకాల కళాకులు కల్పించుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



అక్షర కలం / భద్రాచలం

మన దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా భారత రాజ్యాంగం రూపకల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మనకు అనేక రకాల హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తిగా గుర్తించబడ్డాడని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ ,అన్నారు. మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోనిఆవరణలో సిబ్బందితో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ నూట ముప్పై ఐదో వ జయంతినిపురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించినఅనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాల్లో ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని అన్నారు. ఒక వ్యక్తి, ఒక ఓటు అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని,కుల, మత విభేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకు సాగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

అక్షర కలం / ఇల్లెందు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సింగరేణి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. జేకే బస్ స్టాప్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మనం జరుపుకుంటున్నామని వందేళ్ళ పైన కాలంలో అగ్రకులాల ఆధిపత్య బ్రాహ్మణ చాందసవాద నిరంకుశ కఠిన నిర్బంధాలను సహితం లెక్కచేయకుండా ఎన్నో అవమానాలను, ఆంక్షలను క్రూర హింసను హత్యా ప్రయత్నాలను తట్టుకొని అణగారిన బడుగు బలహీనవర్గాల నిమ్న జాతి ప్రజలకు సమాన హక్కుల కోసం నిరంతరం పోరాడి సాధించిన మహోన్నతుడు బి ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. తను రచించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన ప్రజలకు హక్కులు ప్రసాదించిన గొప్ప తాత్విక వేత్త బిఆర్ అంబేద్కర్ అని ఆయన జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోవాలన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం యువత సమాజ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఇల్లందు పురపాలక సంఘం చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గణేష్, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, మున్సిపల్ ఆర్ ఐ శ్రీనివాస్ రావు, డి.ఇ. మురళి, ఇల్లందు తాసిల్దార్ సూర్యనారాయణ, మడుగు సాంబమూర్తి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాసరావు, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు మండల వైస్ మాజీ ఎంపీపీ మండల రాము, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, సుదర్శన్ కోరి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి జాఫర్ , ఉల్లంగి విజయలక్ష్మి, చల్లా భారతి, కమల్ కుమార్ కోరి, సిహెచ్ రమేష్, అజ్మీరా వంశీ నాయక్, కొర్లపాటి కిరణ్, బానోతు రవి నాయక్, ఎర్ర ఈశ్వర్,



అంకెపాక నవీన్, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, మహంకాళి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారతరత్న డా,,బి.ఆర్.అంబేద్కర్, జయంతివేడుకలు.



అక్షర కలం / బూర్గంపహాడ్

రాజనీతిజ్ఞుడు,భారతరత్న,అసమాన తలులేనిసమాజంకోసంఅనునిత్యంపరితపించిభారతరాజ్యాంగానికి ప్రాణంపోసినఅపరమేధావిడా,,బి.ఆర్.అంబేద్కర్.భారత రాజ్యాంగ పితామహుడు,భారతరత్న,అఖండ మేధావి,సామాజిక విప్లవకర్త,న్యాయ కోవిధుడు,గొప్పఆర్థికవేత్త,హక్కులు,రిజర్వేషన్లు ప్రధాత,దళిత,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్,,బి.ఆర్ అంబేద్కర్,135జయంతిసంధర్భంగా ఆయనచేసినసేవలుగుర్తుచేసుకున్నారు.ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ సారపాక గ్రామ సర్పంచ్ గుగులోత్.శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నె దారి.రమేష్ , ఘనంగా నివాళులు ఆర్పీపించారు.

ఆయనతోపాటుఎంపీడీఓ,ఎం ఈ ఓ,పాలకవర్గ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పలువురు ఆయనకునివాళులర్పించారు.ఇంటర్ లో ర్యాంకులు సాధించిన పలువురు విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి సత్కారం చేసారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి : మంత్రి పొంగులేటి



అక్షర కలం/ కల్లూరు:

కల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...



అక్షర కలం/ పినపాక.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాసాహెబ్అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మణుగూరు రెవెన్యూ కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తహసిల్దార్ అద్దంకి



నరేష్.అదే విధంగా స్థానిక డీ ఎస్ పి వంగా రవీందర్ రెడ్డి,సి ఐ పాటి నాగబాబు, అలాగే డిప్యూటీ తహసీల్దార్ రామారావు,కుంజా నరసింహారావు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.మణుగూరు మున్సిపా లిటీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించిన కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మణుగూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించిన ఏరియా జీఎం రామ్ చందర్, డీజీఎం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, శివ,సర్పంచ్ మాధవరావు, కార్యదర్శి శ్రీకాంత్,ఉప సర్పంచ్ గాడ్ల సురేష్,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే బార్ అసోసియేషన్ సభ్యులు, పలు సంఘాల నాయకులు అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,దార్శనికులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వెలివాడలో జన్మించి, కష్టాలను కన్నీళ్లను దిగ మింగి దేశ, విదేశాలలో ఉన్నత చదువులు చదివి,భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా పేరు గడించిన మానవతా వాది అని కొనియాడారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుక



అక్షర కలం / భద్రాచలం

ఈరోజు బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నూట ముప్పై ఐదో వ జయంతివేడుకలుఘనంగానిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ భద్రాచల నియోజకవర్గ ఇన్చార్జ్ మానే.రామకృష్ణ ,అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసినివాళులు అర్పించారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి సమ సమాజాన్ని స్థాపించారు అన్నారు, బడుగు బలహీన వర్గాలుజీవితాలకు ఆశ జ్యోతి అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక. పూర్ణచంద్రరావు,తొలి ఉద్యమ నాయకులు కోటగిరి.ప్రబోధ్ కుమార్,కొండముక్కుల.సాయిబాబా, కందూరి.అప్పారావు,ఏడవ వార్డ్ మెంబర్లు కావూరి.గోపి,సీనియర్ నాయకులు దానం.దానేశ్వరరావు, జయ ప్రేమ్ కుమార్,అకోజు.సునీల్, రావూరి.రవి కిరణ్,వెంకట్ శ్రీనివాస్, మా రెడ్డి గణేష్,మహిళా నాయకులు కావూరి.సీతామహాలక్ష్మి ,పూజల. లక్ష్మి,తెల్లం.కామేశ్వరి,సలోని, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది.నాగేశ్వరరావు,అనుబంధ సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జయంతిసందర్భంగాఆమహనీయునికి ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తున్నస్థానికఎమ్మెల్యే డాక్టర్,,తెల్లం.వెంకట్రావు,రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం. వీరయ్య, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం. కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత మాట్లాడుతూ సమానత్వం,స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి,ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్,ఆయన చూపినమార్గంలో నడుస్తూ,సమానత్వసమాజనిర్మాణానికి ప్రతిఒక్కరూకట్టుబడిపనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి,ఎస్సి,బి సి జేఏసీ నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,ప్రజా నాయకులు,మహిళలు,స్థానికులు పాల్గొన్నారు.

# ఇల్లందు హరిహర క్షేత్రంలో ఘనంగా అయ్యప్ప స్వామీ జయంతి వేడుకలు.

## వేడుకలకు హాజరైన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

అక్షర కలం / ఇల్లందు.



ఇల్లందు పట్టణంలోని ప్రముఖ హరి హర క్షేత్ర దేవాలయంలో మంగళవారం అయ్యప్ప జయంతి వేడుకలను ఆ దేవాలయ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ గందె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలను ఆశీస్సులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ప్రదీప్ శర్మ శాసనసభ్యులు కోరం కనకయ్యను శాలువతో సత్కరించి అయ్యప్ప స్వామి పాదపద్మముల చెంత ఉన్న పూలదండను వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో భక్తులు వందలాదిమంది అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకల సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించికొని తోచిన కానుకలను సమర్పించి తీర్థ, అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి బ్రదర్స్, సుభాష్ నగర్ సర్పంచ్ వల్లాల మంగమ్మ నరసన్న, ఇల్లందు కాంగ్రెస్ పట్టణ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, ఇల్లందు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, మహిళా సంఘం సీనియర్ నాయకురాళ్ళు వరలక్ష్మి, రాజోరి మంజుల, కౌన్సిలర్లు కమల్ కోరి, పాబోలు స్వాతి కిరణ్, మాజీ కౌన్సిలర్ రవితేజ దంపతులు, గురు స్వామి దాస్యం ప్రవీణ్ కుమార్, గురు స్వామి కొండూరు నగేష్, గందే సందీప్, కాంగ్రెస్ నాయకులు నరేంద్రులఅను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు..

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి , నందికొండ చైర్మన్ మానస స్వర్ణ సుమన్ , వైస్ చైర్మన్ గోడవర్తి రాజా ప్రసాద్, మరియు కౌన్సిలర్స్. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పత్తి రాంబాబు గురు స్వామి,చెరుకుపల్లి వాసు గురు స్వామి,చిన్ని గురు స్వామి, కొండేటి రమణ గురు స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్ము రామదాసు, సెక్రటరీ వల్లపు నాగార్జున ట్రెజరర్ , మాయకోటి వినోద్ అడ్వకేట్, సైదెందర్(చిట్టి), రాజగోపాల్ రెడ్డి, సాయి, నాగార్జున యాదవ్ మరియు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు

# కారేపల్లి లో" సిఐటియు" ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి..

అక్షర కలం/ కారేపల్లి:



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ని సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మంగళవారం కారేపల్లి లో జయంతి నిర్వహించగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు, సామాజిక తరగతులకు సమాన అవకాశాలు కల్పించి సమానత్వాన్ని సాధించాలని పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సామ్యవాద వ్యవస్థ లక్ష్యంగా పెట్టుకుంటే అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి కార్మికులు,వ్యవసాయ కార్మికులు, రైతులు కు ఇచ్చిన హక్కులను,చట్టాలను కాలరాచే విధంగా వ్యవహరిస్తున్నదని కే నరేంద్ర విమర్శించారు.ఇందులో భాగంగానే గత వందల సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను మోసం చేసిందని ఇది పని గంటలపై, సంఘం పెట్టుకోవడం, నిరసన తెలియజేయడం, సమ్మె చేయడం వంటి అంశాలపై ప్రభావం చూపుతుందని కంపెనీ యజమానులకు కార్మికులను నిలువునా దోపిడీ చేసుకునే హక్కు ఇచ్చినట్టుగా ఉందని ఇది ఎర్రకోట సాక్షిగా సంపద సృష్టించేది కార్మికులు కాదు కార్పొరేట్లే అని మోదీ చెప్పినట్లుగా కార్పొరేట్ ప్రభుత్వమని కే నరేంద్ర తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి జి రామ్ జి బిల్లు తెచ్చారని అందులో రాముడే ఉండో, గాడ్సేనే ఉండో తెచ్చిన వారికే తెలియాలని గత చట్టం కంటే ఈ చట్టం గ్రామీణ ఉపాధి అవకాశాలు దెబ్బతీసి వెన్ను విరుస్తుందని విమర్శించారు. ట్రంప్ తో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్ భారత వ్యవసాయాన్ని దెబ్బతీయటమే కాకుండా గతంలో తెచ్చిన నల్ల చట్టాలను చాప కింద నీరులా అమలు చేస్తున్నారని అందులో భాగంగానే రైతులకు క్షమాపణ చెబుతూ చెప్పిన కనీస మద్దతు ధర చట్టాన్ని ఇంతవరకు పార్లమెంటులో చేయలేదని ఇది కచ్చితంగా కార్మిక కర్షక వ్యతిరేక ప్రభుత్వమని వీటికి వ్యతిరేకంగా పోరాడి హక్కులను చట్టాలను సాధించుకోవాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ జయంతిలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి శనగ రాంబాబు, మధ్యాహ్న భోజనం యూనియన్ మండల కార్యదర్శి స్వరూప, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆధర్ల గౌతం, యాదగిరి, పాలిక తిరపయ్య, ఆదర్ల శీను, అచ్చయ్య తదితర కార్మికుల పాల్గొ న్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

## ఘనంగా నివాళులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్‌లో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పేటికను చదివి కార్యకర్తలందరితో రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు మాట్లాడుతూ--- అంబేద్కర్ గారి గురువు జ్యోతిరావు పూలే గారి ఆశయాలకు అనుగుణంగా నేటి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం అంబేద్కర్ గారి ఆశయాల సాధనలో ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. లింగ వివక్ష లేకుండా సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు అంబేద్కర్ గారి ఆశయాలను, అలాగే జ్యోతిబా పూలే గారి సంకల్పాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై చర్యలు చేపట్టాలి....

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 14(అక్షర కలం):-

వేసవి కాలంలో తీవ్ర వడగాలులు (హీట్ వేవ్ ) నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు మరియు ఓ ఆర్ ఎస్ నిల్వలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలి ....

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు.....**

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 14(అక్షర కలం):-

కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765-డి జీ రోడ్డు మరమ్మత్తులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్....

**ఆయన అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం**

**ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ**

**జయంతి వేడుకలు**

**నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు......**

మెదక్ / కొల్చారం ఏప్రిల్ 14( అక్షర కలం):-

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలనుకొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్



పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం , నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు....

**- చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి....**

**- బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి.....**

**- రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ కార్యక్రమం, సెల్ఫీ పాయింట్, ఓపెనింగ్......**

**- రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి......**

**- కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీడీ.వి శ్రీనివాసరావు.....**

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 14(అక్షర కలం):-







ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలనిప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూమనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక



అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955